ప్రజల సమస్యలపై పోరాడండి .. -భవిష్యత్ బీఆర్ఎస్ పార్టీదే

-మాజీ ఎమ్మెల్యే మెచ్చా

ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే 'మెచ్చా'

అశ్వారావుపేట, జనవరి 12: అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో బీఆర్ఎస్ శ్రేణులు కృంగిపోవద్దని, రాజకీయాల్లో గెలుపోటములు సహజమేనని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. ప్రజాసమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. అశ్వారావుపేటలోని పార్టీ సీనియర్ నాయకుడు డీకేఎం మహీపాల్ వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మెచ్చా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనను ప్రజలు గమనిస్తున్నారని, భవిష్యత్ అంతా బీఆర్ఎస్ పార్టీదేనని అన్నారు. పార్టీ శ్రేణులు నిరుత్సాహపడకుండా పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు. నాయకులు డీకేఎం మహిపాల్, కోటగిరి సీతారామస్వామి, జూపల్లి రమణారావు, జల్లిపల్లి శ్రీరామ్మూర్తి (ఎంపీపీ), యూస్ ప్రకాశ్‌రావు, తాడేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కనకయ్యకు పాస్టర్ల సన్మానం

కోరం కనకయ్యను సన్మానిస్తున్న పాస్టర్లు

టేకులపల్లి, జనవరి 12: మండలంలోని గోలియాతండా పంచాయతీలోని సింగరేణి కాలనీ ఎదురుగాగల బేతెస్తా చర్చిలో శుక్రవారం మండల పాస్టర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ కూడిక జరిగింది. ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్యే కోరం కనకయ్యతోపాటు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ను పాస్టర్లు సన్మానించారు. తహసీల్దార్ కొండపల్లి కృష్ణవేణి, సంఘం నాయకులు జాన్‌రాజ్, రాజు రామ్ చందర్, బోయాజ్, అబ్రహాం, దేవ్‌రాజ్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

'జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి'

విద్యార్థులను అభినందిస్తున్న అదనపు కలెక్టర్, డీఈవో

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 12: విద్యార్థులు కేవలం పాఠశాల చదువులకే పరిమితం కాకుండా శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించాలని అదనపు కలెక్టర్ రాంబాబు, డీఈవో వెంకటేశ్వరచారి సూచించారు. వివిధ రంగాలు, విభాగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు ఎంపికైన జిల్లాకు చెందిన ఏడుగురు విద్యార్థులను నూతన కలెక్టరేట్‌లో శుక్రవారం వారు అభినందించారు. డీఎస్‌వో చలపతిరాజు, గైడ్ టీచర్లు పాల్గొన్నారు.

సంక్రాంతి సెలవుల్లో ఊళ్లకు వెళ్లే వారు.. తగిన జాగ్రత్తలు పాటించాలి: ఎస్పీ

ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైం, జనవరి 12: సంక్రాంతి సెలవుల్లో ఊరు ప్రయాణాలకు వెళ్లే ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ రోహిత్‌రాజు శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. సెలవుల్లో అందరూ సుదూర ప్రాంతాలకు వెళ్లే నేపథ్యంలో దొంగతనాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చోరీల నియంత్రణ కోసం తాము కూడా అన్ని జాగ్రత్త చర్యలూ తీసుకుంటున్నామని, ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. రాత్రివేళ్లలో గస్తీలు నిర్వహించడంతోపాటు నిరంతరం బ్లూ కోల్ట్, పెట్రోలింగ్ వాహనాలు అన్ని ప్రాంతాల్లో తిరుగుతూనే ఉన్నాయని అన్నారు. ఇంట్లో విలువైన బంగారు ఆభరణాలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్ర పరుచుకోవాలని సూచించారు. ఎక్కువ రోజులు ఊర్లకు వెళితే విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలని తెలిపారు. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు తమ ఇంటి చిరునామాతోపాటు ఫోన్ నెంబర్ వంటి వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్ రిజిస్టర్‌లో నమోదు చేసుకుంటే ఆయా ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. వీలైతే విలువైన వస్తువులు ఉన్న ఇంటికి హోం అలారం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనుమానస్పదంగా కనిపించే వ్యక్తులపై 100కు డయల్ చేసి గానీ లేదంటే స్థానిక పోలీసులకుగానీ సమాచారం ఇవ్వాలని సూచించారు.

కోడి పందేలు ఆడితే కఠిన చర్యలు: ఎస్ఐ

పాల్వంచ రూరల్; జనవరి 12: కోడి పందేలు నిర్వహించినా, ఆడినా, వాటిల్లో పాల్గొన్నా కఠిన చర్యలు తప్పవని పాల్వంచ రూరల్ ఎస్ఐ బీ.శ్రీనివాస్ హెచ్చరించారు. మండలంలోని దంతెలబోర గ్రామ శివారులో శుక్రవారం స్థానిక యువకులతో ఆయన మాట్లాడారు. యువత చెడు వ్యసనాల జోలికి వెళ్లవద్దని సూచించారు. వ్యసనాలతో జీవితాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని, ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. పేకాట, కోడి పందేలు ఆడితే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

పెద్దమ్మతల్లికి వైభవంగా పంచామృతాభిషేకం

పాల్వంచ రూరల్, జనవరి 12: మండలంలోని కేశ్వాపురం, జగన్నాథపురం గ్రామల మధ్య వెలసిన పెద్దమ్మతల్లి దేవాలయంలో శుక్రవారం అమ్మవారికి అర్చకులు వైభవంగా పంచామృతాభిషేకాన్ని నిర్వహించారు. ఉదయం ఆలయం ఎదురుగా ఉన్న అమ్మవారి జన్మస్థలం వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. అమ్మవారికి ఇష్టమైన పసుపు, కుంకుమ, గాజులు, ఒడి బియ్యం సమర్పించారు. అనంతరం ఆలయంలోని మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం, పంచహారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం కార్యక్రమాలు గావించారు. పంచహారతుల కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
JOBS
★ నిరుద్యోగులకు ఉపాధి అవకాశం ప్రముఖ సంస్థ నందు అభ్యర్థులు కావలెను. ఏరియా ఇంచార్జ్, ఏరియా మేనేజర్ మండల కో-ఆర్డినేటర్, జీతం 15 వేల నుండి 30 వేల వరకు.
సెల్ : 9963483482, 9642559255
KMM
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

హౌస్ కీపింగ్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

అశ్వారావుపేట టౌన్, జనవరి 12: స్థానిక రింగ్ రోడ్డు సెంటర్‌లోని తెలంగాణ మైనార్టీ బాలికల పాఠశాలలో హౌస్ కీపింగ్ పోస్టు భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ టి.సంగీత ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు మాత్రమే ఈ నెల 17వ తేదీ వరకు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు పాఠశాలలోగానీ, 91823 43874 నంబర్‌లోగానీ సంప్రదించవచ్చని సూచించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

యువత సన్మార్గంలో నడవాలి: అదనపు కలెక్టర్

కొత్తగూడెం టౌన్: మాట్లాడుతున్న జిల్లా జడ్జి, భద్రాచలం: మాట్లాడుతున్న భద్రాచలం ఎంవీఐ తిరుపతి, అశ్వారావుపేట టౌన్: వివేకానంద విగ్రహానికి పూలమాలలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే

కొత్తగూడెం అర్బన్/ కొత్తగూడెం ఎడ్యుకేషన్/ పాల్వంచ రూరల్/ కొత్తగూడెం టౌన్, జనవరి 12: యువత మంచి మార్గంలో పయనించాలని అదనపు కలెక్టర్ రాంబాబు అభిలషించారు. యువతీ యువకులు మంచి ఆలోచనలతో మేల్కోవాలని ఆకాంక్షించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నూతన కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వివేకానందన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. దేశ యువత అంతా స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కాగా, జాతీయ యువజన ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి పరంధామరెడ్డి, నోడల్ అధికారులు సులోచనరాణి, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, మహిధర్, రాజేందర్, మొగిలి, బరిగెల భూపేశ్, ఇమాం, శ్రీధర్, సదానందం, నాగేందర్, కరాటే అసోసియేషన్ బాధ్యులు ఇంద్ర శ్రీధర్, వాసు, శేఖర్ పాల్గొన్నారు. కాగా, తెలంగాణ వినియోగదారుల, సమాచార హక్కుల చైతన్య వేదిక, కొత్తగూడెం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక గణేశ్ టెంపుల్ వద్ద ఉన్న వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాల్వంచ మండలం లక్ష్మీదేవిపల్లి (ఎస్) సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో, కిన్నెరసాని గ్రామంలోనూ స్వామి వివేకానంద, ప్రముఖ రచయిత అలిశెట్టి ప్రభాకర్, డాక్టర్ ఎల్లాప్రగడ సుబ్బారావు జయంతి వేడుకలు నిర్వహించారు.

జిల్లా కోర్టులో..

కొత్తగూడెం జిల్లా కోర్టులో జరిగిన స్వామి వివేకానంద జయంతి వేడుకలకు జిల్లా జడ్జి వసంత్ పాటిల్ కోర్టు ఆవరణలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం, ఐలూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

పాల్వంచ రూరల్: కిన్నెరసానిలో వివేకానందుని జయంతి వేడుకల్లో గ్రామస్తులు

అశ్వారావుపేట టౌన్‌లో..

అశ్వారావుపేట టౌన్, జనవరి 12: నవ సమాజ నిర్మాత, జగద్విఖ్యాత వ్యక్తి స్వామి వివేకానంద జయంత్యుత్సవం శుక్రవారం స్థానిక కెమిలాయిడ్స్ ఫ్యాక్టరీలో జరిగింది. విగ్రహానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పూలమాల వేసి నివాళి అర్పించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. సర్పంచ్ అట్టం రమ్య, సొసైటీ అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, నాయకులు జూపల్లి రమేష్, మొగళ్ళపు చెన్నకేశవరావు, సుంకవల్లి వీరభద్రరావు, తుమ్మ రాంబాబు, గుండెపునేని ఉపేంద్రరావు, జ్జేష్ట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లిలో..

అన్నపురెడ్డిపల్లి, జనవరి 12: స్థానిక ప్రధాన సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం స్వామి వివేకానంద చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అయిలూరి కృష్ణారెడ్డి (ఎంపీటీసీ), చల్లా రమేశ్, బానావత్ భీముడు, రుంజా శ్రీను, యాదాల వెంకన్న, జమలయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్‌లో..

ఇల్లెందు రూరల్, జనవరి 12: ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని వివేకానంద విగ్రహానికి సీపీడీసీ ప్రధాన కార్యదర్శి పులిగండ్ల మాధవరావు పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రిన్సిపాల్ పోలారపు పద్మ, వైస్ ప్రిన్సిపాల్ బిందు తదితరులు పాల్గొన్నారు.

వివేకానందుని బోధనలు యువతకు అవసరం

మణుగూరుటౌన్, జనవరి 12 : నేటి యువతకు స్వామి వివేకానందుని బోధనలు అవసరమని మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర బి.శ్రీనివాస్ అన్నారు. జాతీయ యువ దినోత్సవంలో భాగంగా శుక్రవారం డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు డాక్టర్ కోటేశ్వరరావు, పూర్ణచందర్ రావు, మీరాహుస్సేన్, రమేష్, నరసింహారావు పాల్గొన్నారు.

మహనీయుడు స్వామి వివేకానంద

భద్రాచలం, జనవరి 12: మహనీయుడు స్వామి వివేకానంద అని భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ తిరుపతి అన్నారు. వివేకానంద జయంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని రామకృష్ణ సేవా సమితిలో సమితి అధ్యక్షురాలు దమయంతి ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకుడు తాళ్లూరి పంచాక్షరయ్య, కల్లూరు రామకృష్ణ మఠం నిర్వాహకులు శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

లైజన్ ఆఫీసర్లను నియమించాలని వినతి

ఇల్లెందు, జనవరి 12: సింగరేణిలో బీసీల హక్కుల పరిరక్షణకు లైజన్ ఆఫీసర్లను నియమించాలని కోరుతూ సింగరేణి బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శుక్రవారం సింగరేణి గెస్ట్ హౌస్‌లో ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రం ఇచ్చారు. ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. అసోసియేషన్ ఫౌండర్ పంజాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పులి పూర్ణచందర్ రావు, కోట సాంబయ్య, రాజు, యాదగిరి, రామస్వామి, అన్వర్ పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్, జనవరి 12: ఇల్లెందు సింగరేణి ఏరియా జీఎం జాన్ ఆనంద్‌ను శుక్రవారం ఆయన కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిశారు. తమ అసోసియేషన్ కార్యాలయానికి జేకే కాలనీలోని క్వార్టర్ కేటాయించాలని వినతి పత్రం ఇచ్చారు. పంజాల శ్రీనివాస్‌రావు, పూర్ణచందర్‌రావు, సాంబయ్య, అన్వర్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కూడారై ఉత్సవం

దుమ్ముగూడెం, జనవరి 12 : మండల కేంద్రమైన లక్ష్మీనగరం శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా ఆరుట్ల రాజగోపాలచార్యులు ఆధ్వర్యంలో శ్రీగోదారంగనాథుని ఆండాళ్ అమ్మవారికి కుడారై ఉత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గోదాదేవి వ్రతం ఆచరిస్తున్న మహిళలు పాశురాలను పఠిస్తూ మంగళహారతులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 108 గిన్నెలతో పాయసాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు.

పర్ణశాలలో..

పర్ణశాల, జనవరి 12 : ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో విశేషపాశం కుడారై వెల్ఫేర్ గోవింద అనే పాసురాన్ని స్వామివారికి విన్నవించారు. 108 ఇత్తడి గిన్నెల్లో అండాలమ్మ వారికి ప్రసాదం నివేదన చేశారు.

'పాడి పంటల పండుగ సంక్రాంతి'

చండ్రుగొండ: ముగ్గులువేస్తున్న విద్యార్థినులు, అశ్వారావుపేట టౌన్: బోగి మంటల చుట్టూ విద్యార్థులు, రామవరం: మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో..

రామవరం/ కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 12: పాడి పంటల పండుగ సంక్రాంతి అని మోడ్రన్ ఇఖ్రా పాఠశాల కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్ పేర్కొన్నారు. ఇది ధార్మిక పండుగ కాదని, రైతుల పండుగ అని అన్నారు. రామవరంలోని ఎస్‌సీబీ నగర్‌లో ఉన్న ఈ పాఠశాలలో శుక్రవారం జరిగిన ముందస్తు సంక్రాంతి సంబురాల్లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి. హెచ్ఎం పర్వీన్ సుల్తానా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం కొత్తగూడెం శ్రీరాగా స్కూల్లో కూడా సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. కరస్పాండెంట్ మల్లారపు వర ప్రసాద్, డైరెక్టర్ కవిత పాల్గొని విద్యార్థులకు పండుగ విశిష్టతను వివరించారు.

ఎడ్యుకేషన్: సంక్రాంతి సంబురాల్లో చిన్నారులు

అశ్వారావుపేట, జనవరి 12: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి సంబురాలు జరిగాయి. ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. ఆర్ఎంవో డాక్టర్ కృష్ణకాంత్, వైద్యులు అరుణ్‌కాంత్, భవ్య, నర్సింగ్ ఆఫీసర్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట టౌన్, జనవరి 12: పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల్లో శుక్రవారం సంక్రాంతి సంబురాలు జరిగాయి. చిన్నారులపై ఉపాధ్యాయులు భోగి పండ్లు పోశారు.

చండ్రుగొండ, జనవరి 12: మండలవ్యాప్తంగా పాఠశాలల్లో వేడుకలు జరిగాయి. ముగ్గుల పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

రాష్ట్ర లేబర్ కమిషనర్‌ను కలిసిన శంకర్‌రెడ్డి

సారపాక, జనవరి 12 : రాష్ట్ర లేబర్ కమిషనర్‌ను హైదరాబాద్‌లో తెలంగాణ మినిమం వేజ్‌బోర్డు చైర్మన్ ఎల్.నారాయణతోపాటు వేజ్‌బోర్డు సభ్యుడు, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సానికొమ్ము లేబర్ కమిషనర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి జిల్లాలోని కార్మికుల సమస్యలను ఆయనకు వివరించారు.

'ఎమ్మెల్సీ' ఓటుకు దరఖాస్తు చేసుకోవాలి

చండ్రుగొండ, జనవరి 12: ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గం (నల్గొండ-వరంగల్-ఖమ్మం) ఉప ఎన్నికలో ఓటు వేసేందుకు పట్టభద్రులంతా ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ సాజియా సుల్తానా కోరారు. ఆమె శుక్రవారం తహసీల్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. గతంలో ఓటు హక్కు ఉన్న వారు కూడా జనవరి 15 నుంచి ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఆన్‌లైన్‌లోగానీ, ఆఫ్‌లైన్‌లోగానీ (తహసీల్ కార్యాలయంలో) దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.

విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను గుర్తించేందుకే 'ప్రజ్ఞ'

సారపాక, జనవరి 12: విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను గుర్తించేందుకే ప్రజ్ఞ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఐటీసీ యూనిట్ హెడ్ సిదార్థ మహంతి అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రాద్రి ఆధ్వర్యంలో శుక్రవారం బూర్గంపహాడ్, భద్రాచలం మండలాల్లో పలు పాఠశాలల్లో నిర్వహించిన ప్రజ్ఞ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో 21 పాఠశాలల నుంచి 862 మంది విద్యార్థులు హాజరై తమ ప్రతిభను చాటుకున్నారన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు పంపిణీ చేశారు.

కోర్టు ప్రాంగణంలో ముగ్గుల పోటీలు

చుంచుపల్లి, జనవరి 12: గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా శుక్రవారం కోర్టు ఆవరణలో ముగ్గుల పోటీలు జరిగాయి. మొత్తం 24 మంది మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొనగా.. యశోద, యాసమౌనికలకు ప్రథమ బహుమతి, మీనాకుమారికి ద్వితీయ బహుమతి, లీలావతికి తృతీయ బహుమతి లభించింది. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి భానుమతి, జూనియర్ సివిల్ జడ్జి రామారావు, మహిళా ప్రతినిధి మనోరమ, ప్రమీల ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు అన్నపూర్ణ, భానుప్రియ ఈ ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శి పిట్టల రామారావు పర్యవేక్షించారు. ముగ్గులను అదనపు జిల్లా జడ్జి శ్యాంశ్రీ పరిశీలించారు.

చైనా దారం అమ్మితే కఠిన చర్యలు

మణుగూరుటౌన్, జనవరి 12: సంక్రాంతి పండుగ నేపథ్యంలో గాలిపటాలను ఎగురవేసేందుకు చైనా మాంజా విక్రయిస్తే కఠినచర్యలు ఉంటాయని మణుగూరు అటవీశాఖ అధికారులు హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని వివిధ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. రేంజర్ ద్వాలియా మాట్లాడుతూ గాజుపూత పూసిన చైనా దారాలతో గాలిపటాలు ఎగురవేయడం వల్ల పక్షులకు చుట్టుకొని ప్రాణాలు కోల్పోతున్నాయన్నారు.

నేడు ప్రజాభవన్ ప్రారంభోత్సవం

మణుగూరు టౌన్, జనవరి 12: మణుగూరు పట్టణంలో నిర్మించిన ప్రజాభవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)ను శనివారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కార్యాలయాన్ని ప్రారంభిస్తారు.

మండల పరిషత్ సర్వసభ్య సమావేశమంటే..

అధికారులకు చిన్నచూపా..?

- తాము రాకుండా, కింది స్థాయి సిబ్బందిని పంపించారు
- సమస్యలను ప్రస్తావించిన ప్రజాప్రతినిధులు..
- సమాధానాలు చెప్పలేక దిక్కులు చూసిన సిబ్బంది

సర్వసభ్య సమావేశంలో అధికారులు

ఇల్లెందు రూరల్, జనవరి 12: మండల పరిషత్ సమావేశమంటే.. ఆ మండలంలోని వేలమంది ప్రజలకు సంబంధించిన సమస్యలను, వివిధ అంశాలను చర్చించే వేదిక. ప్రజాప్రతినిధులు లేవనెత్తే ప్రశ్నలకు, ప్రస్తావించే అంశాలకు మండల అధికారులు సమాధానాలు చెప్పాలి, వివరణలు ఇవ్వాలి. ఇంతటి ప్రధానమైన సమావేశాన్ని అధికారులు చిన్నచూపు చూస్తున్నారని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని ఇల్లెందు మండలంలోని ప్రజాప్రతినిధులు కన్నెర్ర చేశారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చీమల నాగరత్నమ్మ అధ్యక్షతన జరిగింది. దీనికి వివిధ శాఖల అధికారులు డుమ్మా కొట్టారు. తమకు బదులుగా, కింది స్థాయి సిబ్బందిని పంపించారు. మండలంలోని 29 పంచాయతీలకు చెందిన అభివృద్ధి నిధుల మంజారు, సమస్యలు తదితర అంశాలపై ప్రజాప్రతినిధులు ప్రశ్నించారు. వీటికి ఏం సమాధానాలు చెప్పాలో తెలియని సిబ్బంది.. అటూ ఇటూ దిక్కులు చూస్తూ ఉండిపోయారు. దీంతో ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ''మండల పరిషత్ సమావేశమంటే అధికారులకు చిన్నచూపా..? నిర్లక్ష్యమా..? ఈ సమావేశాన్ని ఎందుకు పెట్టినట్లు..? అధికారుల తీరు ఇలాగే ఉంటే.. పల్లెల్లో ప్రగతి కుంటుపడుతుంది, పాలన గాడి తప్పుతుంది'' అని, తీవ్ర స్వరంతో అసహనం-అభ్యంతరం వెలిబుచ్చారు. ఎంపీడీవో బాలరాజు స్పందిస్తూ.. సమావేశానికి రావాలని రెండు రోజుల ముందే అధికారులందరికీ తెలిపినట్లు చెప్పారు. అయిననప్పటికీ వారు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం తగదన్నారు. ''గైర్హాజరైన అధికారుల పేర్లను కలెక్టర్‌కు పంపిస్తా''నని అన్నారు.

16 ఏళ్లుగా క్రికెట్ టోర్నీ అభినందనీయం

బూర్గంపహాడ్, జనవరి 12 : మిత్రుడి పేరుతో 16ఏళ్లుగా యూసఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమని ఎస్సై రాజ్‌కుమార్ అన్నారు. శుక్రవారం 16వ యూసఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన యూసఫ్ జ్ఞాపకార్థం తోటి స్నేహితులు ప్రతి ఏడాది టోర్నీ నిర్వహించడం గొప్ప విషయమన్నారు. సర్పంచ్ సిరిపురం స్వప్న, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్‌గాంధీ, సొసైటీ డైరెక్టర్ బొల్లు రవి, మాజీ ఎంపీటీసీ సర్వేశ్వర రావు, ఆశిక్, సాధిక్‌పాషా, కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఉత్కంఠగా క్రికెట్ పోటీలు

బూర్గంపహాడ్, జనవరి 12 : మండల పరిధిలోని లక్ష్మీపురంలో సతీశ్‌రెడ్డి మెమోరియల్ క్రికెట్ కప్-2024 టోర్నమెంట్ ఉత్కంఠభరితంగా సాగింది. బూర్గంపహాడ్‌కు చెందిన అంబేద్కర్ గ్రీన్ లెవన్ జట్టు సభ్యుడు తోకల లక్ష్మీధరణ్ అర్ధసెంచరీతో అదరగొట్టాడు. శుక్రవారం ముత్యాలమ్మ లెవన్(రెడ్డిపాలెం), అంబేద్కర్ గ్రీన్‌లెవన్(బూర్గంపహాడ్) జట్ల మధ్య మ్యాచ్ జరిగింది.

వీరభద్రుడికి వెండి నాగాభరణం బహూకరణ

సారపాక, జనవరి 12 : మండల పరిధిలోని మోతేపట్టీనగర్‌లోని గోదావరి తీరంలో కొలువైన భద్రకాళీ సమేత వీరభద్రస్వామికి శుక్రవారం తానా మాజీ అధ్యక్షుడు, తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు డైరెక్టర్ తాళ్లూరి జయశేఖర్-నీలిమ దంపతులు వెండి నాగాభరణం బహుకరించారు. ఆలయంలో పూజలు చేసిన అనంతరం ఆలయ ఈవో సుదర్శనానికి అందజేశారు.

మైనార్టీ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 12: జిల్లాలోని ఆరు మైనార్టీ గురుకుల ఇంగ్లిష్ మీడియం